ప్రగతి - ప్రజా ఆశీర్వాద సభ స్థలిని పరిశీలించిన మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో ఈ నెల 17వ తేదిన జరగనున్న సీఎం కేసీఆర్ ప్రగతి- ప్రజా ఆశీర్వాద సభ స్థలిని బుధవారం మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. సిద్దిపేట వేములవాడ కమాన్ వద్ద గల స్థలాన్ని, అదేవిధంగా నాగదేవత గుడి నుంచి సిరిసిల్ల రోడ్డుకు వెళ్లే బైపాస్ రోడ్డులో గల స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజన ర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంప త్ రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, రామచంద్రరావు, శ్రీనివాస్, శేషు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 12 అక్టోబర్ 2023 | www.navatelangana.com

సెయింట్ ఆన్స్‌లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల కరస్పాండెంట్ కె. ఆంథోనీ రెడ్డి ఆచార్య బృందం దుర్గామాతను పూజించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కరస్పాండెంట్ కే.ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ముఖ్యమైన పండగ బతుకమ్మ అని అన్నారు. పువ్వుల పండుగ.. మహిళల పండగ అన్నారు. దసరా నవరాత్రుల ప్రాముఖ్యతను గురించి తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి అన్నారు. విద్యార్థులు ఉత్తమ లక్షణాలు కలిగి సమాజంలో మంచి వ్యక్తులుగా పేరొందాలన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ సంబరాలలో మునిగితేలారు. విద్యార్థుల నృత్య రూపకం ఆకర్షించింది. ఈ కార్యక్రమం విజయ వంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్పీ రమణకుమార్ బదిలీ

- పలువురు అధికారులపై బదిలీ వేటు వేసిన ఈసీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఎఎస్, ఐపీఎస్ అధికారులపై ఈసీ బదిలీ వేటు వేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రెండు రోజులకు అధికారుల్ని బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. చాలా కాలం పాటు ఒకే చోట పనిచేసిన అధికారుల్ని బదిలీ చేయాలని ఈసీ ఆదేశించడంతో కలెక్టర్లు, ఎస్పీలు బదిలీ అయ్యారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణకుమార్ బదిలీ అయ్యారు. 2021 జులై నెలలో ఆయన సంగారెడ్డి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో జిల్లా ఎస్పీగా ఉన్న చంద్రశేఖర్ రామగుండం పోలీస్ కమీషనర్‌గా బదిలీపై వెళ్లారు. రెండు సంవత్సరాల మూడు నెలల పాటు విధులు నిర్వహించిన రమణకుమర్ ఎన్నికల వేళ బదిలీ అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు రెండు రోజల ముందు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభోత్సవానికి డీజీపీ అంజన్‌కుమార్, అదనపు డీజీపీ శిఖాగోయల్ వచ్చారు. ఆ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో డీజీపీ అంజన్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా ఉన్న రమణకుమార్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. మారుతున్న టెక్నాలజీని ఉపయోగించుకుని జిల్లాలో శాంతిభద్రతలు కాపాడడంతో మంచి కృషి ఉందన్నారు. ఇంతలో మూడు రోజుల వ్యవధిలోనే ఎస్పీ బదిలీ కావడం చర్చనీయాంశమైంది. షెడ్యూల్ వచ్చిన రోజున్నే జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తనిఖీలు చేశారు. రెండు రోజుల్లోనే అర కోటి వరకు నగదును పోలీసులు స్వాధినం చేసుకున్నారు. ఇంతలో ఎస్పీ బదిలీ కావడంతో పోలీస్ శాఖలో పలువురు ఆచర్యానికి గురయ్యారు.

ఖేడ్ డివిజన్ పరిధిలో రూ.15.87 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తనిఖీల్లో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో రూ.15.87 లక్షల స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాలుగిద్ద మండలంలో కరస్‌గుత్తి మోర్గిల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు సీఐ చెప్పారు. ఈ క్రమంలో తనఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి రూ.9 లక్షలు, మరో వ్యక్తి దగ్గర రూ.4 లక్షల నగదు ఉండడాన్ని గుర్తించామని.. అయితే ఆ డబ్బులకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మనూర్ మండలంలో డోవూర్ చౌరస్తా ఒక వ్యక్తి దగ్గర రెండు లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నారాయణఖేడ్‌లో ఒక వ్యక్తి దగ్గర రూ.87,000 స్వాధీనం చేసుకున్నామని.. ఈ డబ్బును తహసీల్దారులకు అప్పగించినట్టు సీఐ చెప్పారు.



ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎసిపి ఎం.రమేష్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎక్స్పో సైన్స్ పెర్స్ ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడుతుందని గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ సీబీఎస్ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ రమేష్, రూరల్ సీఐ జానకిరాం రెడ్డి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను తిలకించి వారి యొక్క సృజనాత్మకతను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ప్రయోగాత్మక కార్యక్రమలలో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి సృజనాత్మక నైపుణ్యాన్ని చక్కగా ప్రదర్శించారని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులను ఇంత చక్కగా తీర్చిదిద్దినందుకు పాఠశాల యాజమాన్యాన్ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, సీబీఎస్ ఈ ప్రిన్సిపల్ విజయ్ పాల్, ఎస్ ఎస్ సి ప్రిన్సిపాల్ రాయప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కిరాణా దుకాణంలో షార్ట్ సర్క్యూట్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల సంగమేశ్వర కిరాణా దుకాణంలో బుధవారం షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకున్నాయి. దుకా ణ యజమాని హనుమంతు మధ్యాహ్నం దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. దీంతో వెంటనే అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం అందించగా.. అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. రూ.20 లక్షల వరకు నష్టం జరిగినట్టు బాధితుడు వాపోయాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ వెంకటేశ్వర వైన్స్‌కు ఎదురుగా గల తుల్జా భవాని టిఫిన్ సెంటర్ పక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మృతుని వయసు 45 నుంచి 50 సంవత్సరాలు ఉండొచ్చని తెలిపారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి గత ఐదారు రోజుల నుంచి అదే కాలనీలో వివిధ షాపుల్లో బిక్షాటన చేస్తూ.. రాత్రి సమయంలో షట్టర్స్ ముందు పడుకునేవాడు. కాగా బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆ వ్యక్తి చనిపోగా.. స్థానికులు 100, 108 ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి వెళ్లి మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని మార్చురీలోని ఫ్రీజర్ బాక్స్‌లో భద్రపరిచారు. మృతుని ఎత్తు 5.5", నలుపు రంగు కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తు పడితే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మూడోసారి హుస్నాబాద్ నుంచే..

శంఖారావం



- సెంటిమెంటును ఫాలో అవుతున్న సీఎం
- గతంలో రెండు పర్యాయాలు హుస్నాబాద్ నుంచే ప్రచారం షురూ..
- మూడోసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగింపు
- ఈనెల 15న హుస్నాబాద్‌లో సీఎం సభ, 19న కోనాయిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీఆర్ఎస్‌భారీ బహిరంగ సభలకు ప్రణాళిక సిద్ధం చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచే ఎన్నికల శంఖారావం పూరించేందుకు గులాబీ బాస్, సీఎం కేసీఆర్ సిద్ధమయ్యారు. ముచ్చటగా మూడోసారి తన సెంటిమెంటును ఫాలో అవుతూ.. ఎన్నికల కోసం మొదటి సభను 15న హుస్నాబాద్‌లో నిర్వహించనున్నారు. అలాగే వచ్చే నెల 19న నంగునూరు మండలం కోనాయిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గజ్వేల్, కామారెడ్డిలలో సీఎం కేసీఆర్ నామినేషన్లను వేయనున్నారు. గతంలో కూడా రెండు పర్యాయాలు సాధారణ ఎన్నికల ముందు మొదటి బహిరంగ సభను హుస్నాబా ద్‌లోనే నిర్వహించారు. 1983 నుంచి నామినేషన్ పత్రాలకు కోనాయిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నామినేషన్లు వేస్తూ గెలుస్తూ రావడం ఆనవాయితీగా వస్తున్నది. అదే సెంటిమెంటును ఈ ఎన్నికల్లో కూడా కొనసాగించనున్నారు.

జిల్లాలో బహిరంగ సభలు..

అక్టోబర్ 15వ తేదీ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. 15న హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించే బహిరంగ సభలో సాయంత్రం 4 గంటలకు సీఎం పాల్గొంటారు. 16న మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్య జనగామ నియోజకవర్గంలో, 17న సిద్దిపేట నియోజకవర్గంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల మధ్య బహిరంగ సభలో పాల్గొని ప్రసగించనున్నారు. కాగా గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంలో పర్యటనా తేదీలను ఇంకా ప్రకటించలేదు.

ఆనవాయితీ కొనసాగింపు...

ఈనెల 15న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ సమావేశమై.. వారికీ బీ-ఫార్మ్ ఇచ్చిన తర్వాత, హెలికాప్టర్‌లో హుస్నాబాద్‌కు రాను న్నారు. ఈ సభ ద్వారా 2023 ఎన్నికల ప్రచారాన్ని ప్రారం భించనున్నారు. 2014 ఏప్రిల్‌లో, 2018 సెప్టెంబర్‌లో జరిగిన శాంసనసభ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాద సభను సైతం ఇక్కడి నుంచే ప్రారంభించారు. కాగా ఈ సెంటిమెంట్లను ఆచరించడం వల్లనే ప్రభుత్వ ఏర్పాటు జరిగిందని.. అందుకే ఈసారి కూడా వాటిని కొనసాగిస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదేవిధంగా ప్రతీ ఎన్నికలకు ముందు కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. కాగా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రచారం ప్రారంభించడం ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-తొగుట

గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు, చదువులలో విద్యార్థులు ప్రతిభగల వారు ఉంటారని జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాష్ అన్నారు. సోమవారం ఎస్జిఎఫ్ అండర్ 19 క్రీడాంశాలలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన ఖోఖో పోటీలలో తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న లింగంపేట గ్రామానికి చెందిన రంగ బోయిన మానస, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న తొగుట గ్రామానికి చెందిన సీత, మమత, ఇద్దరు విద్యార్థినిలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. 24 టీములతో పోటీపడి గెలిచిన విద్యార్థులలో మళ్లీ పోటీ నిర్వహించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామన్నారు. సిద్దిపేట జిల్లా స్పోర్ట్స్ అధికారి సమ్మయ్య, వెంకటేష్, కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి ఎండి సాజిత్, ఆంగ్ల అధ్యాపకులు సంతోష, అర్థ శాస్త్ర అధ్యపకులు, నిర్వాహకులు విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరు ఉమ్మడి జిల్లా తరఫున 67వ నేషనల్ స్కూల్ గేమ్స్‌కు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన శిక్షణ ఉంటే రాష్ట్ర, జాతీయస్థాయిలో ముందుంటారని హర్షం వ్యక్తం చేశారు. కళాశాలకు మంచి పేరు, గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శంకర్ నాయక్, అధ్యాపక బృందం సత్కరించారు. విజేతలైన విద్యార్థులను మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

రియల్ పై ఎన్నికల ప్రభావం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రాంతంలో రియల్‌పై అసెంబ్లీ ఎన్నికలు ప్రభావం చూపనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ రావడంతో రియల్ వ్యాపారులు క్రయవిక్రయాలు నిలిపివేశారు. నూతన ప్రభుత్వం ఏది వస్తుందో అనే ఆలోచనలో పడ్డారు. డిసెంబర్, జనవరి వరకు ఇదే పరిస్థితి ఉంటుందని రియల్ వ్యాపారులు అంటున్నారు. నిత్యం వ్యాపారులతో కిటకిటలాడే రిజిస్ట్రేషన్, తహసీల్దారు కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఆరు నెలలుగా అంతంతగా జరుగుతున్న రియల్ వ్యాపారం ఎన్నికలు ప్రారంభం కావడంతో వ్యాపారులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం లేదు. దీంతో ఏదైనా అత్యవసర నిమిత్తం అమ్ముకో వాలనుకునే వారికి మార్కెట్ లేకపోవడంతో చుక్కెదురవుతుంది. వ్యాపారం అంతంతమాత్రంగానే ఉన్నా భూముల ధరలు మాత్రం దిగిరావడం లేదు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే స్థిరాస్తి వ్యాపారం పెరుగుతుందని భావించిన రియల్ వ్యాపారులకు ఇప్పుడిప్పుడే రీజనల్ రింగ్ రోడ్ దారిలో పడుతుంది. రీజనల్ రింగ్ రోడ్ చుట్టూ మెట్రో కూడా ప్రతిపాదించినప్పటికీ భూముల ధరలు పెద్దగా పెరగలేదు. మొన్నటి వరకు జోరుగా సాగిన రియల్ వ్యాపారంలో గజ్వేర్ చుట్టు పక్కల భూముల ధరలు కొండెక్కాయి. 2014 సంవత్సరంలో గుంటకు లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు ఉండగా ప్రస్తుతం కనీసం గుంట స్థలానికి రూ.4 లక్షల నుంచి ఆరు లక్షలు పలుకుతుంది. మెయిన్ రోడ్డుకు ఉన్న భూములకు కనీసం ధరలు రాలేకపో తున్నాయి. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్డులో గజానికే కనీసం రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పలుకుతుంది. అత్యవసరం సమయాల్లో అమ్ముకోవాలని చూస్తే డబ్బున్న వ్యాపారులు సగానికి సగం ధరకు అడుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో భూముల విలువ పెరగడమే కారణమని రియల్ వ్యాపారాలు అంటున్నారు. ఇటీవల కాలంలో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచింది. 30 శాతం పెంచిన ప్రభుత్వం గతేడాది మధ్యంతరంలోనే మరోసారి పడ్డించడంతో సరాసర వందశాతం వరకు ధరలు పెరిగాయి. గతంలో ఎకరం భూమి లక్ష రూపాయలు ప్రభుత్వ మార్కెట్ విలువ ఉన్న భూమి ప్రస్తుతం రూ.20 లక్షలకు చేరింది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఈ సంవత్సరాంతానికి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో స్థిరాస్తి వ్యాపారులు, పెట్టుబడదారులు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం ఏదీ వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఎన్నికలు, అంతేకాకుండా సర్పంచ్, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఇలా వరుసబెట్టి ఎన్నికలే ఉండడంతో వచ్చే రెండేళ్ల వ్యాపారం మందకొడిగానే సాగుతుందని భావించి పెట్టుబడి దారులు ముందుకు రావడం లేరని పలువురు రియల్ వ్యాపారులు అంటున్నారు. చేతిలో డబ్బు ఉన్న వ్యాపారులు అక్కడక్కడ భూములు కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించు కున్నారు. ప్రస్తుత సమయంలో స్థిరాస్తి వ్యాపారం మందగించడం, ధరణి పోర్టల్లో మార్పులు రావడంతో రియల్ వ్యాపారులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రభుత్వానికి భారీగా స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి వస్తుండడంతో స్థిరాస్తి వ్యాపారులు కొనుగోళ్లకు వెనుకంజ వేస్తున్నారు. కాగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ వేగవంతం కావడంతో జనవరి లోపు రియల్ దందాకు రెక్కలు వచ్చే అవకాశం ఉంది.

గీతమ్‌లో ఘనంగా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి' అనే అంశంపై హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్న మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ప్రారంభమైంది. సదస్సు చైర్ ప్రొఫెసర్ అశోక్ ఛటర్జీ జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ఆరంభించి, సదస్సు ప్రొసీడింగ్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒకచోట చేర్చి వినూత్న ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, ఆధునిక కండెన్స్‌డ్ మేటర్ ఫిజిక్స్‌లో తాజా పరిణామాలను పంచుకోవడానికి ఈ సదస్సు తోడ్పడుతుందన్నారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి జెయిస్ కె.నగేష్ మాట్లాడుతూ.. ఈ రంగంలోని అంతర్ విభాగ స్వభావాన్ని ప్రస్తావించడంతో పాటు యువత దీనిని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడ్రోజుల పాటు జరగనున్న ఈ సదస్సు విజయవంతం కావాలని గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ అభిలషించారు. ఈ సదస్సులో భాగంగా, బెంగళూరులోని ఐఐఎస్సీకి చెందిన ప్రొఫెసర్ విజయ్ బి.షెయోమ్, రష్యా సెయింట్ పీటర్స్ బర్గ్ లోని ఐటీఎంవో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఇగోర్ యు. పొసాన్, టర్కీ ఇజ్మీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ ఆర్.తుగ్రవల్ సెంగర్, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ జె.సూర్యనారాయణ కీలకోపన్యాసాలు, ఆహ్వాన ఉపన్యాసాలు చేశారు. దీనికి సమాంతరంగా మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు కూడా నిర్వహించారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం మాట్లాడుతూ.. ఆ విభాగంలోని అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్ల వివరాలతో పాటు ఇప్పటివరకు దాదాపు 150 పరిశోధనా పత్రాలను ప్రచురించినట్టు పేర్కొన్నారు. కన్వీనర్ డాక్టర్ ఐవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, తనకు 170 పరిశోధనా పత్రాలు అందాయని, వాటిలో నుంచి 112 ఎంపిక చేశాను న్నారు. ఈ సదస్సులో నాలుగు కీలకోపన్యాసాలు, 12 ఆహ్వానిత ఉపన్యాసాలు, 36 మౌఖిక ప్రదర్శనలతో పాటు 60 పోస్టర్లను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. వివిధ విభాగాలకు చెందిన పరిశోధకులు, నిపుణుల మధ్య ఫలవంతమైన చర్చలు, సహకారాలకు వేదికను కల్పిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నది.

ప్రభుత్వ భూమి పై కన్ను

- వర్గల్‌లో రగులుతున్న భూమి కుంపటి
- కుల సంఘాలకు భూమిని కేటాయించాలని వినతి పత్రాలు
- ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

> వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్య సరస్వతి దేవి ఆలయం దగ్గరలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నది. వర్గల్ మండల వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం అధికంగా సాగడంతో ఇక్కడి భూములకు రెక్కలొచ్చాయి. ఈ భూమికి సమీపంలో వెంచర్లు, ఇండ్ల స్థలాల భూములు అమ్మకం జరగడంతో ఇక్కడి భూమికి విలువ పెరిగింది. కోట్ల రూపాయల విలువచేసే భూము లను కులసంఘాలు, దేవాలయ నిర్మాణం పేరుతో కబ్జా చేయబడుతున్నాయి.



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ నుండి ములుగు వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా 1044,1045,1046,1047 సర్వే నెంబర్లతో దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉన్నది. గతంలో ఈ భూమిలో చిన్న రాళ్లతో కూడిన మల్లికార్జున స్వామి గుడి నమూనా ఉండేది. కాలక్రమేన రాళ్లతో ఉన్న గుడిని చిన్నపాటి ఆలయంగా నిర్మాణం చేశారు. ప్రతి సంవత్సరం ఈ ఆలయం దగ్గర 'మల్లన్న జాతర' నిర్వహిస్తారు. గతంలో నిర్మించిన గుడి తీసివేసి అదే స్థలంలో నూతన ఆలయం నిర్మాణం చేపట్టారు. ఆ ఆలయానికి రోడ్డు పక్కన ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని నిర్ణయం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతుందని గ్రహించిన ఇతర కులస్తులు తమ సామాజిక వర్గానికి ఆ భూమిలో స్థలం కేటాయించాలని సిమెంట్ స్తంభాలను హద్దులుగా ఏర్పాటు చేశారు. మరుసటి రోజున రెడ్డి సామాజిక వర్గం వారు తమకు భూమి కేటాయించాలని తహసీల్దార్‌కి వినతి పత్రాలు అందజేశారు. ఇదే తరహాలో వడ్డెర, గౌడ్స్, వడ్డెర, కులస్తులు కుడా తమ కుల సంఘాలకు అక్కడ భూమిని కేటాయిమాచాలని మండల తహసీల్దార్ కి వినతి పత్రాలు అందజేశారు.



ఈ భూమికి ఎందుకు అంత క్రేజ్..

ఈ భూమి వర్గల్ నుండి ములుగు వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల ఉన్నది. పక్కనే ఉన్న శ్రీ విద్య సరస్వతి ఆలయం వద్ద ఇటీవల ఉప ఆలయాలు, వేద పాఠశాల, నిర్మించడంతో ఆధ్యాత్మికంగా ఇక్కడ ఎక్కువగా అభివృద్ధి జరుగుతున్నది. రాజీవ్ రహదారి నుండి ఈ భూమి దగ్గరలో ఉన్నది (ములుగు, వర్గల్ నుండి) ఇక్కడ చుట్టుపక్కల భూమి విలువ కోట్లలో పలుకుతుంది కాబట్టి అన్ని కుల సంఘాల వాళ్ళు తమకు ఇక్కడ భూమి కేటాయించాలని వినతి పత్రాలు అందజేసి .. తమకే కేటాయిస్తారని ఆశిస్తున్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకునేది లేదా ?

ఈ భూమిలో గతంలోనే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు, ఆ నిర్మాణాలపై సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోట్లు విలువచేసే భూమిని దేవాలయాలు, కుల సంఘాల పేర్లతో కబ్జాకు దిగుతున్నారు. ఒకరిని చూసి మరొకరు అన్న విధంగా గ్రామంలోని వివిధ కుల సంఘాల వారు భూమి కబ్జాకు గురిచేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఈ భూమి లో వివిధ కుల సంఘాల ప్రజలు ప్రవేశించి భూమి తమదే అని నినాదాలు చేశారు. దేవుడి పేరుతో, కులసంఘాలు పేరుతో ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని విద్యావంతులు, ప్రగతిశీలవాదులు, అభ్యుదయవాదులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిని ఎవ్వరికీ కేటాయించలేదు



వర్గల్ మండల కేంద్రంలోని 1044,45,46,47, సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమి ఎవ్వరి కేటాయించలేదు. ఈ భూమిని ఎవ్వరు ఆక్రమించిన ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరైన కఠిన చర్యలు తీసుకుంటాం.

- హరి కిరణ్ కుమార్, తహసీల్దార్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
గురువారం | 12 అక్టోబర్ 2023 | www.navatelangana.com

నేడు, రేపు కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాకు పోలీస్ కానిస్టేబుల్స్‌గా సెలెక్ట్ అయిన అభ్యర్థులకు జిల్లా పోలీసు కళ్యాణ మండపంలో నేడు, రేపు సర్టిఫికేట్ల పరిశీలన ఉంటుందని ఎస్పీ రమణకుమార్ తెలిపారు. నేడు(గురువారం)సివిల్, ఏఆర్‌లకు, రేపు(శుక్రవారం) టీఎస్ఎస్‌పీ, ఐటీ అండ్ కమ్యూనికేషన్స్, వార్డర్, ప్రొహిబిషన్ అండ్ ఆబ్కారీ శాఖ కానిస్టేబుళ్లకు ఉదయం 10 గంటల నుంచే వెరిఫికేషన్ ఉంటుందన్నారు. కాబట్టి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఫిల్ చేసిన అటెస్టేషన్ ఫామ్-3 కాపీలు, గెజిటెడ్ అట్టేస్టేషన్, ఆధార్, కుల ధృవీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ , బోనఫైడ్స్, టెన్త్, ఇంటర్, డిగ్రీ మెమోలు, ఎన్‌సీసీ, సీపీపీ, స్పోర్ట్స్, ఈసీటీలు అన్ని 3-కాపీలతో పాటు సెల్ఫ్ అట్టేస్టేషన్, ఆరు పాసుపోర్టు సైజు ఫోటోలు తీసుకొని రావాలన్నారు.

రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

నియోజకవర్గ రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని సంగారెడ్డి పట్టణంలో బుధవారం నిర్వహించగా.. రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. కాగా చింతా ప్రభాకర్‌కే తమ పూర్తి ఉంటుందని ఈ సమావేశంలో రేషన్ డీలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. మీరు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే.. మీ గొంతుకను అసెంబ్లీలో వినిపిస్తానన్నారు. నాకోసం 50 రోజులు కష్టపడండి.. ఐదేండ్లు మీ కోసం నేను కష్టపడతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర రేషన్ డీలర్ అధ్యక్షులు నాయి కోటి రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, రేషన్ డీలర్‌ల జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు అనంతయ్య, మందుల వరలక్ష్మి, కౌన్సిలర్ రామప్ప, శశి, బషీర్, ప్రభూ, శంకర్, బసంతప్ప, మం.పట్టణ రేషన్ డీలర్ లు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపకల్పన

నవతెలంగాణ-జహీరాబాద్

మండలాల వారీగా సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బీఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ కార్యాలయంలో న్యాల్కల్ మండల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దేవి ప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పార్టీ న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, వైస్ ఎంపీపీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దచెల్మడ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేకులు పార్టీలోనికి చేరుతున్నారన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాయికోడ్ మార్కెట్ నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-మునిపల్లి

రాయికోడ్ మార్కెట్ కమిటీ నూతన పాలవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన అంకెనేపల్లి నారాయణ, డైరెక్టర్లుగా గరిబోద్దీన్, మొగులయ్య, చెన్నవీరయ్య స్వామిలు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే క్రాంతికిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్?లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రాంగణంలో రేపటి(శుక్రవారం) నుంచి ఈనెల 15 వరకు సెవెంత్ జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, గురుకులం రాష్ట్ర సెక్రెటరీ నవీన్ నికోలాస్, అడిషనల్ సెక్రటరీ మాధవి లత, సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ డి మాధురి, సంగారెడ్డి ఆర్డీవో సిహెచ్ రవీందర్ రెడ్డి, కే.లలిత, ఓఎస్‌డి స్పోర్ట్స్ రాజేందర్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ పిఎస్ కళ్యాణి జిన్నా రం తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాములు క్రీడాకారులు హాజరవుతున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

టీ తాగడానికి బయటికి వెళ్లి.. వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

టీ తాగడానికి ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన సంగారెడ్డిలో జరిగింది. పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణం బృందావన్ కాలనీకి చెందిన వడ్డే పోచయ్య సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తుండేవాడు. ఈనెల 6న ఉదయం 11:00 గంట లకు 'టీ' తాగి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో.. అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, తెలిసిన వాళ్ల దగ్గర ఆరా తీసిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి వివరా లు తెలిస్తే.. సంగారెడ్డి టౌన్ పిఎస్ 08455-276333కు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718కు గానీ సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

నేడు జహీరాబాద్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని 33/11/కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీ మధుసూదన్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జహీరాబాద్ టౌన్ మొత్తం కరెంటు ఉండదన్నారు. ఇందుకు వినియోగదారులు, ప్రజలు సహకరించాలన్నారు.

'ఆరు గ్యారంటీ'లతో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు



నవతెలంగాణ-మునిపల్లి

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల సుడిగాలిలో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా గల్లంతవుతుందని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, యువ నాయకుడు కోహీర్ శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆరు గ్యారెంటీ పథకాల వాల్ పోస్టర్లను అతికిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వా రు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజ ల్లో మంచి స్పందన రావడంతో.. బీఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.

ఈసారైనా.. దామోదర గట్టెక్కేనా?

★ ఇప్పటికే గ్రామాల్లో విస్తృత పర్యటనలు ★ గెలుపు కోసం తండ్రీకూతుర్ల ప్రణాళికలు



నవతెలంగాణ-పుల్కల్

ఆందోల్ నియోజకవర్గం నుంచి గత మూడు పర్యాయాలుగా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉప ముఖ్య మంత్రిగా పనిచేసిన దామోదర్ రాజనర్సింహ.. గత రెండు పర్యాయాలుగా ఓటమిపాలయ్యారు. మొదటిసారి బాబు మోహన్ చేతిలో రెండోసారి చంటి క్రాంతి కిరణ్ చేతిలో ఓడిపోయారు. మూడోసారైనా నెగ్గుతారా లేక మళ్లీ ఓటమి పాలు అవుతారా అని సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ఏది ఏమైనా ఈసారి గెలవాలని ధృఢనిశ్చయంతో దామోదర్.. ఆయన కూతురు త్రిష ప్రతీ మండలం.. ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలను చైతన్యం పరుస్తు న్నారు. దామోదర రాజనర్సింహ సంగారెడ్డి పట్టణంలోనే ఉంటూ.. అందోల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో అనునిత్యం కలుస్తున్నారు. ఎలాగైనా గెలుపే లక్ష్యంగా ఎత్తుకు పై ఎత్తు లు వేస్తున్నారనే ఊహాగానాలు వినబడు తున్నాయి. బీఆర్ ఎస్‌లో ఉన్న అసమ్మతి నేతలను తమ పార్టీలో కలుపుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. 2009 సాధారణ ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం నుండి నెగ్గిన దామోదర్ రాజనర్సింహ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉప ముఖ్య మంత్రి అయ్యారు కానీ.. అప్పుడు ఇక్కడి నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం కలవకుండా హైదరాబాద్‌కి అంకి తం అయ్యారనే విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇక్కడి నాయకులు నిరాశ చెందడమే కాకుండా కొందరు నాయకులు ఇతర పార్టీలలోకి వెళ్లిపోయారు. అలాంటి పొరపాట్లను మళ్లీ జరగనీయకుండా.. అనునిత్యం అందుబాటులో ఉంటానని చెబుతున్నారు. తాను అధి,కారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని ప్రజలకు వివరిస్తున్నారు. కాగా మరోవైపు బీఆర్ ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కూడా నిత్యం ప్రజల్లో ఉం టూ.. మరోమారు విజయ ఢంకా మోగించడానికి పథకాలు రచిస్తున్నారు. గత తొమ్మిదిన్నర ఏండ్లలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరి స్తున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. ఈ పోటాపో టీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పట్టం గడుతారో వేచి చూడాల్సిందే.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి వలసలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉన్నది. తాజాగా జహీరాబాద్ మున్సిపాల్టీ, హాతీ(కె) తాండాకు చెందిన సుమారు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, రాష్ట్రంలో రైతులకు, పేదలకు సీఎం కేసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జహీరాబాద్ ఆత్మ గౌరవాన్ని నిలబెడుతూ.. ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్న తీరు పట్ల సంతృప్తినిస్తున్నదన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన్ను మరోమారు భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెవరైజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దేవి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మహంకాల్ సుభాష్, బీఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ శంకర్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీరో రాథోడ్, సర్పంచ్ గోపాల్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ నారాయణ జాదవ్, డిప్యూటీ సర్పంచ్ శంకర్, నాయకులు సంజు, కేశు రాథోడ్, ఉమేష్ లాల్, గులాబ్ సింగ్, మధు రాథోడ్, శంకర్ బనోత్, మధు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అధికారం తథ్యం..



నవతెలంగాణ-జిన్నారం

వచ్చే ఎన్నికల్లో విజయ ఢంగా మోగించి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని అందూరు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో.. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. నిరుపేదలకు రేషన్ కార్డులు లేవని డబుల్ బెడ్ రూమ్ పేరుతో బీఆర్ఎస్ జిమ్మిక్కులు చేస్తుందన్నారు. ఇప్పటికీ పేదల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు.. ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే.. పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్, నిత్యావసర వస్తువుల పంపిణీ, సొంత ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, రైతు కూలీలకు భూమి లేని రైతులకు సైతం రైతుబీమా పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డె క్రిష్ణ, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, జనరల్ సెక్రటరీలు సత్యనారాయణ, లక్ష్మణ్, క్రిష్ణరెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పర్శ శ్యామ్‌రావు



నవతెలంగాణ-రామచంద్రాపురం

కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తెల్లాపూర్ మున్సిపాలిటీ ఉస్మాన్‌నగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్శ శ్యామ్ రావు ఎన్నికయ్యారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా శ్యామ్ రావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ.. కార్యకర్త స్థాయి నుంచి నేటి వరకు ఎన్నో పదవులను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన మీద నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నందుకు జిల్లా, రాష్ట్ర నాయకులు అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ గెలుపునకు తన వంతు ప్రయత్నం ముమ్మరంగా చేస్తానన్నారు.

రెండోసారి క్రాంతి కిరణ్‌నే గెలిపిద్దాం



నవతెలంగాణ-రాయికోడ్

స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ని రెండోసారి భారీ మెజారిటీతో గెలిపిద్దామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బసవరాజ్ పటేల్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని బాలాజీ వెంచర్‌లో మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని బుధశారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి చేసిందన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నియోజకవర్గంలో స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలను తీర్చారన్నారు. ఎలక్షన్ల జాతరలో ఓట్లు అడగడానికి కొత్త మొహాలు గ్రామా ల్లో తిరుగుతున్నాయని.. ప్రజలు వారిని నమ్మి మోసపో వద్దన్నారు. అభివృద్ధి చేసే స్థానిక నాయకునికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ సిద్దాన్న పటేల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, ఆత్మ కమిటీ చైర్మెన్ విట్టల్, వరం వైస్ చైర్మెన్ తుకారాం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మారుతి, ఆలయ కమిటీ చైర్మెన్ సంగమేశ్వర్, ఎంపీటీసీ శివ కువార్ పటేల్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఏఈకి వినతి



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని చిలేమామిడి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని మండల విద్యుత్ అధికారిణి సరళకు గ్రామస్తులు బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఉన్న సింగిల్ ఫేస్ 15 కేవి ట్రాన్స్ ఫార్మర్ తరుచూ రాత్రి సమయంలో ఓవర్ లోడ్ అయి కరెంట్ పోతుందని, దీంతో కాలనీ వాసులు తీవ్ర పడుతున్నామన్నారు. ప్రస్తుతం ఎస్సీ కాలానికి సంబంధించి 135 మీటర్ సర్వీస్‌లు ఉన్నయన్నారు. కావున సింగిల్ ఫేస్ 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.



బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేదం

నవతెలంగాణ-హత్నూర

బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధమని.. ఈ నిబంధనను అతిక్రమిస్తే జరిమానాతోపాటు రెండేండ్ల జైలు శిక్ష కూడా తప్పదని పొగాకు నియంత్రణా విభాగం జిల్లా అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. దౌల్తాబాద్ బస్టాండ్, చౌరస్తా ప్రదేశాల్లో బహిరంగ ధూమపానం చేస్తున్న వారికి బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం చట్టవిరుద్ధం, నేరం అన్నారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు పొగాకు సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని, నిబంధనలను అతిక్రమించిన వారికి రూ.200లు జరిమానాతో పాటు 2 ఏండ్ల జైలుశిక్ష.. రెండూ విధించే అవకాశం ఉందన్నారు. 18ఏండ్ల లోపు వారికి పొగాకు వస్తువులు విక్రయించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరుపున శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

నర్సింలు పార్థీవదేహానికి నరోత్తం నివాళి..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలం బూర్దిపాడ్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కే.నరసింహులు మృతి చెందిన విషయాన్ని తెల్సుకుని.. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం బుధవారం బూర్దిపాడ్ గ్రామానికి వెళ్లి నరసింహులు పార్థీవ దేహానికి నివాళ్లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు నాయకులు గౌని శివకుమార్, మహ్మద్ యూసుఫ్, మాణిక్ ప్రభు గౌడ్, జనార్ధన్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కే.చంద్రశేఖర్‌తో పాటు నాయకులు ఉజ్వల్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజు, రాములు తదితరులు కూడా నరసింహులుకు నివాళ్లు అర్పించారు.

పశు సంపద పెరుగుదలకు చర్యలు



నవతెలంగాణ-జోగిపేట

పశు సంపద పెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని మెదక్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ కొండల్ రెడ్డి అన్నారు. ఆందోల్ మండలంలోని కొడెకల్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాడిరైతులు సకాలంలో పశువు ఎద లక్షణాలను గుర్తించి, కృత్రిమ గర్భాదారణ చేయించాలన్నారు. జన్మించిన లేగదూడలకు సకాలంలో నట్టాల నివారణ మందులు వేయించాలన్నారు. పశువులకు గర్భస్రావం కావడానికి గల కారణాలను, పశువులు బలహీన పడకుండా మందులు తాగించాలన్నారు. లేగ దూడలు జన్మించిన 7, 15వ రోజులలో నట్టల నివారణ మందులు తాగిస్తే.. దూడలు ఆరోగ్యాంగా ఉండడమే కాకుండా రైతులకు నష్టం జరగకుండా ఉంటుందన్నారు. నేటి దూడలే రేపటి పాడి పశువులు అని అన్నారు. రైతులందరూ మేలుజాతి దూడలకోసం పశువులకు కృత్రిమ గర్భాదారణ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాదులాపూర్ పశువైద్యశాల డా.సంధ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, విఏ అనీషా బేగం, గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, గోపాలమిత్రులు కె.ఆర్.ప్రభు, నాగరాజు, శంకర్, యాదయ్య, మాణిక్యం రైతులు పాల్గొన్నారు.

బ్యాల నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బ్యాల నర్సింగ్ కాలేజ్ యాజమాన్యం అడ్మిషన్ పేరుతో రూ.5000 వసూలు చేస్తున్నదని.. కాబట్టి వెంటనే ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రి దేవికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలోని బీరంగూడలో ఉన్న బ్యాల నర్సింగ్ కళాశాల యజమాన్యం జీఎన్ఎం కోర్సుల పేరుతో ఒక విద్యార్థి దగ్గర నుంచి అడ్మిషన్ అంటూ రూ.5000 వసూలు చేస్తున్నదన్నారు. మరో పక్క హాస్టల్, కళాశాల ఫీజు అంటూ ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ.40వేల నుంచి 60 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రాక్టికల్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ.3వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ ఈ నర్సింగ్ కళాశాలలో కనీసం ప్రాక్టికల్ ల్యాబ్, లైబ్రరీ కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు సరిపడా అధ్యాపకులు కూడా లేకుండా కాలేజ్ నడిపిస్తున్నారని ఆరోపించారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ఈ బ్యాల నర్సింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో డిపాజిట్లపై అధిక వడ్డీ



నవతెలంగాణ-సంగారెడ్డి

అన్ని బ్యాంకుల కంటే కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లోనే డిపాజిట్లపైన అధిక వడ్డీ వసుందని ది కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షులు ఎం.నరసింహారెడ్డి అన్నారు. సంగారెడ్డి బ్రాంచ్‌లో బుధవారం ఖాతాదారుల సమావేశాన్ని మేనేజర్ మొగులయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి బ్రాంచ్ ప్రారంభించిన ఆరు నెలలోనే ప్రగతి సాధించిందన్నారు. అన్ని బ్యాంకుల కంటే డిపాజిట్ల పైన అధిక వడ్డీ ఇస్తున్న ఏకైక బ్యాంక్ అని అన్నారు. చిన్న పెద్ద వ్యాపారస్తులకు అప్పులు ఇస్తున్నట్టు తెలిపారు. జాతీయ బ్యాంకులకు దీటుగా అన్ని రకాల సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఖాతాదారులు బ్రాంచ్ ద్వారా సత్వర సేవలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం రాజగోపాల్ రెడ్డి, ఆర్ఎం వెంకట గోపాల్, బ్యాంక్‌మేనేజర్ మొగులయ్య, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ యూనివర్సిటీల్లో బుదేరా గురుకుల విద్యార్థులకు అర్హత..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల్లో అర్హత సాధించారు. ఇందుకుగాను ఆ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. పార్వతి అభినందనలు తెలిపారు. కాగా బి.సాయిలక్ష్మి, జె.భావన, జి.యశోద, ఎస్.శ్యామల ఉస్మానియా యూనివర్సిటీలో.. వై.పవిత్ర తెలంగాణ యూనివర్సిటీలో, సోనా జాడి, ఎల్. విజయ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, ఈ.శిరీష, పి.ప్రమిద, ఎం. దీప్తి పాలమూరు యూనివర్సిటీల్లో పీజీ సీటు సాధించారు. ప్రిన్సిపల్ ఎన్. పార్వతి, వైస్ ప్రిన్సిపల్ జి. శైలజ, ఆధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆ విద్యార్థులను అభినందించారు.

పలువురిని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చేవెళ్ల విజయలక్ష్మి విట్టల్ ముదిరాజ్‌ను, జహీరాబాద్ ఎస్‌బీఐ బ్యాంక్ మెయిన్ రోడ్ బ్రాంచ్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన పట్లోళ్ల ప్రణయ్ ముదిరాజ్‌లను బుధవారం సత్కరించి.. శుభాకాంక్షలు తెలిపినట్టు జహీరాబాద్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బి. సంగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, అడ్వకేట్, దత్తాత్రే సిద్దు, గోపాల్, ప్రదీప్, చంద్రప్ప, కృష్ణ, ఆంజనేయులు, బేతాళుడు, సత్యనారాయణ, మల్లికార్జున్, రఘు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం ప్రారంభం



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కొరకు నూతన భవనం నిర్మాణం చేయాలని గతంలో రాస్తా రోకో చేపట్టారు. స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన భవనం నిర్మాణ కోసం రూ.52 లక్షలు మంజూరు చేశారు. ప్రాథమిక పాఠశాలను ఉర్దూ మీడియం పాఠశాలకు తాత్కాలికంగా తరలించారు. అనంతరం పాత భవనం పాక్షికంగా కూల్చి వేసి నిర్మాణం మొదలు పెట్టే దశలో ఎంపీ పట్టణ పర్యటన కోసం వచ్చినప్పుడు నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి, పాక్షిక నిర్మాణం కాకుండా పూర్తిగా నూతన నిర్మాణం చేయాలని, అందుకు కావాల్సిన మరిన్ని నిధులను మంజూరు చేస్తానని అనడంతో నిర్మాణం నిలిచిపోయింది. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా నూతనంగా నిధులు మంజూరుకు, నూతన పనులకు ఆస్కారం లేనందు వల్ల ఎట్టకేలకు ముందుగా అనుకున్న ప్రకారమే పాక్షిక నిర్మాణ పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఎట్టకేలకు పాఠశాల భవన నిర్మాణం మొదలు అవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మొక్కజొన్న పంట కోత ప్రయోగం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె.వెంకటాపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటలో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ ప్రయోగానికి వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ సూపర్వైజర్‌గా హాజరైనారు. దీని ద్వారా ఎకరాకు ఎంత దిగుబడి వస్తుందో దాన్ని ఆధారంగా చేసుకుని రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు, ధాన్యం సేకరణ కేంద్రాలు ఎంత అవసరం ఉంటాయో తెలుసుకొని సరిపడా అందుబాటులో ఉంచొచ్చని తెలియజేశారు. అదేవిధంగా వరిలో మ్సొగి పురుగు అధికంగా ఉండడం వల్ల తెల్ల కంకి రావడం జరుగుతుందన్నారు. దాని నివారణకు వరి పొట్ట దశలో ఉన్నప్పుడే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రామ్స్/ఏ సి ఆర్ ఈ మందును పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత రైతులు ఇంద్రసేన, వెంకయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

ఆయుధాలను పోలీస్ స్టేషన్‌లలో అప్పగించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

ఆయుధాల లైసెన్సులు కలిగిన వారందరూ తమ ఆయుధాలను జమచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023ను దృష్టిలో ఉంచుకుని, ఆయుధాల చట్టం 1959 లోని సెక్షన్ 21 ప్రకారం లైసెన్సింగ్ అథారిటీ ద్వారా నవంబర్ 30 వరకు అనుమతులు పొందిన ఆయుధాల లైసెన్సులు పొందిన వారి నుంచి ప్రజాశాంతి, ప్రశాంతతను, కాపాడేందుకు, మెదక్ జిల్లా పరిధిలో నివసిస్తున్న ఆయుధాల లైసెన్సులు కలిగిన వారందరూ తమ ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా అక్టోబర్ 16లోపు అధీకృత ఆయుధ డీలర్ల వద్ద జమ చేయాలని ఆదేశించారు. లైసెన్స్ దారులు పోలీస్‌ల ఆదేశాలను పాటించడంలో విఫలమైతే, చట్టంలోని తగిన నిబంధనల ప్రకారం చర్య తీసుకోబడుతుందని పేర్కొన్నారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను లైసెన్స్ హెూల్డర్లు ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత లేదా డిసెంబర్ 12 తర్వాత తిరిగి తీసుకోవచ్చని తెలిపారు. ఉత్తర్వుల నుంచి మినహాయింపు కోరే వారు మెదక్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా ఆయుధ స్క్రీనింగ్ కమిటీకి దరఖాస్తు చేయాలని, లేదా జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీని (8019555968) ను సంప్రదించాలని సూచించారు.

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు

- ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-మెదక్

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా నూతన పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దన్నారు. తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని, అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులుపెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దన్నారు. వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దన్నారు. సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపైగాని తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేయకూడదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసినా, షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. లేదంటే తగిన పర్యావసనాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎవరైనా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ ఐటి సెల్ నెం. 8712657961 తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ముఖ్యంగా యువత వారి భవిష్యత్తును అనవసర పోస్ట్‌ల ద్వారా నష్టపరుచుకోవద్దని సూచించారు.

మార్పు మన నుంచే రావాలి



నవతెలంగాణ-టేక్మాల్

మార్పు కోరుకునేవారు మొదట వారి నుంచే రావాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో నూతన వ్యవసాయ పద్ధతులు ప్రజలకు పరిచయం చేయడం కోసం, తనకున్న పొలంలో 20 ఎకరాలు వరిలో తెల్ల దోమ నివారణ కోసం డ్రోన్ ద్వారా వరికి మందును పిచికారి చేశారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రైతులు తిలకించడానికి పొలాల వద్దకు పరుగులు తీశారు. ఇది గమనించిన యశ్వంత్ రెడ్డి రైతులనుద్దేశించి మాట్లాడారు. వ్యవసాయంలో నూతన ఒరవడి తీసుకురావడం కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నానన్నారు. పది మంది రైతులు కలిసి ఒకరోజు వరిలో 20 ఎకరాల పంటకు స్ప్రే చేస్తారన్నారు. డ్రోన్ ద్వారా ముగ్గురు మనుషులు ఒక గంట లోపల పొలానికి మొత్తం స్ప్రే చేయవచ్చని చూపించారు. చిన్న, సన్న కారు రైతులు అందరూ ఊడి యంత్రం ద్వారా నూతన వ్యవసాయానికి నాంది పలకాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు కూడా మార్పు చెంది కాలానికనుగుణంగా మసులుకోవాలని చెప్పారు.

జోరుగా బీజేపీలో చేరికలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో బుధవారం పెద్దమ్మ ఆలయంలో మండల జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల నుంచి సుమారు 30 మంది కార్యకర్తలు జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తనపై నమ్మకం ఉంచి బీజేపీ పార్టీలో చేరిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో నయా నైజాం పరిపాలన కొనసాగుతుందన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లో అందించక అనర్హులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అందజేశారన్నారు. బీసీ బంధు పేరిట ఈ రాబందులు దోచుకుంటారని. దళిత బంధు కూడా దళితులకు అందడం లేదన్నారు. నిజాంపేటలో 104 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి హరీష్ రావు ఇప్పటివరకు డబుల్ బెడ్రూంల ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. ఓటు లబ్ధి కోసమే ప్రారంభోత్సవాలు చేస్తూ అబద్ధపు హామీలకు అడ్రస్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచి పాలన జరగాలంటే బీజేపీతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబ పాలనకు అంత మొందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రామాయంపేట మండల ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్, జాల పోచయ్య శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, బీజేపీ గ్రామ అధ్యక్షులు కరుణాకర్, పిట్ల స్వామి, పిట్ల ఆంజనేయులు, మ్యాదరి నర్సింలు, అందే బాలయ్య, రాములు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన కుమారుడు నల్ల చెరువు రమేష్ గాడు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్ వెల్దుర్తి పాఠశాల ఆవరణంలో మెదక్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్నాయన్నారు. ఈ పోటీలు ఓపెన్ టు ఆల్ బాలురు అండర్.7,9,11,13,15, బాలికలు అండర్ 7,9,11,13,15 విభాగాల్లో నిర్వహించనున్నారు. ఆసక్తిగల చెస్ క్రీడాకారులు ఈనెల 18వ తేదీ లోపు 8639179096 ఫోన్ నంబర్లలో సంప్రదించి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకుడు ఎన్ రమేష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, సాంబయ్య, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ సింగ్ రాథోడ్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

అభివృద్ధి చేసినవారికే ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-రేగోడు

అభివృద్ధి చేసిన వారికే ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం రేగోడులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించిందన్నారు. కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, బీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచులు రవీందర్, బాదనపల్లి నర్సింలు రమేష్, సిద్ధారెడ్డి, విజయలక్ష్మి గురునాథ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ మో ఈజుద్దీన్, ఎంపీటీసీ నర్సింలు నాయకులు సర్దార్ పటేల్, బాబా, కృష్ణమూర్తి యాదవ్, రఘునాథ్, పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీ పర్యటించిన జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

జాతీయ ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల తేదీ ప్రకటించిన నేపథ్యంలో నాయకులు గ్రామాల బాట పట్టారు. ప్రజా సమస్యలను ఇంటింటికి తిరిగి తెలుసుకుంటున్నారు. జెడ్పీటీసీ బానాపూరం కృష్ణా రెడ్డి నార్సింగి పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ నాయకులు రాజశేఖర్, కాందారి నవీన్, సమరేందర్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శేరిపల్లి ఎంపీటీసీ

నవతెలంగాణ-నార్సింగి

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలో రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అప్పుడే నాయకులు పార్టీలు మారడం మొదలయ్యింది. ఇదే తరుణంలో మండల పరిధిలోని శేరిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొండ స్వామి యాదవ్, స్వామి భార్య ఎంపీటీసీ బండారు సంతోషలు కాంగ్రెస్ పార్టీని వీడి మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పద్మా దేవేందర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు చూసి తాము ప్రభావితమయ్యామన్నారు. మెదక్ నియోజకవర్గంలో పద్మా దేవేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జరగబోయే ఎన్నికలలో పార్టీకి రాష్ట్ర ప్రజలు భారీ మెజార్టీతో విజయం అందించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాపూరం కృష్ణా రెడ్డి, ఎంపిపి చిందం సబిత రవీందర్, ఎంపీటీసీ సత్యనారాయణ, నార్సింగి పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, చిన్న శంకరంపేట మండల పార్టీ అధ్యక్షుడు పట్లూరి రాజు, నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, నార్సింగి రైతు బంధు అధ్యక్షుడు ఎన్నం లింగా రెడ్డి, చిన్న శంకరంపేట రైతు బంధు అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి, పార్టీ నాయకులు కందారీ నవీన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను విడుదల చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్





నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు అర్ధాంతరంగా నిలిచిపోయిన సందర్భంలో కనీసం బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లనైనా వెంటనే విడుదల చేయాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి సభ మంగళవారం సాయంత్రం స్థానిక టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ నిరంతర ఉద్యమకారుడు నాగటి నారాయణ అని కొనియాడారు. అట్టడుగు వర్గాల నుంచి జాతీయ స్థాయి ఉపాధ్యాయ ఉద్యమ నాయకునిగా ఎదిగిన నారాయణ అందరికీ ఆదర్శమన్నారు. ఉపాధ్యాయ రంగంలో సామాజిక న్యాయం సాధనకోసం తుదిశ్వాస వరకు పోరాడిన నారాయణ ఆశయాల సాధనకోసం కృషి చేయటమే నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలు, కొందరి వ్యక్తిగత స్వార్థం కారణంగా బదిలీలు, పదోన్నతులు నిలిచిపోయి విద్యారంగంలో సంక్షోభం ఏర్పడిందన్నారు. విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే చొరవతీసుకుని సంక్షోభం పరిష్కారానికి కృషి చేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, శేఖర్, ఫయాజుద్దీన్, పోచయ్య, గణేష్, షాకిర్ అలీ, ప్రేమ్ కుమార్, సీతల్ సింగ్, ప్రభాకర్ ఏసయ్య, చంద్రశేఖర్, బాబు, రాందాస్, పీజీహెచ్ఎం శంకర్, సభ్యులు అస్గర్ హుస్సేన్, రియాజ్ అహమద్, యూనస్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు షాక్

- 200 మందితో బీఆర్ఎస్‌లో చేరిన ముగ్గురు ఎంపీటీసీలు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సుమారు 200 మంది కార్యకర్తలతో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీటీసీలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు తెలిపారు. చిన్నశంకరం పేట మండల పరిధిలోని మిర్జాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సక్కుబాయి మున్యా నాయక్, ధర్పల్లి ఎంపీటీసీ సభ్యురాలు రాధమ్మ ఆంజనేయులు, షేర్ పల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంతోష గొండ స్వామితో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నియోజవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం దశల వారీగా అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో అంతర్గత, ప్రధాన రహదారులు ఎంతో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. నియోజవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు రాజు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికే అందాయి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో అర్హులైన వారికే ఆదివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశామని ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలైన వారికే ఇండ్లను పంపిణీ చేశామన్నారు. నిజాంపేట మండల జెడ్పీటీసీ పంపిణీ చేసిన వారి ఇండ్లలోకి వెళ్లి వారి పేదరికాన్ని చూడాలన్నారు. రాజకీయ లబ్ధి కోసమే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేయకూడదన్నారు. మహిళలు మాట్లాడుతూ మాకు ఎలాంటి ఆస్తిపాస్తులు భూమి జాగలు లేవని ఉండడానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, నందిగామ ఎంపీటీసీ సురేష్ చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ తిప్పనగుల్ల యాదగిరి, మురళి, సూర రాములు, అంజి రెడ్డి, నందిగామ రాజగోపాల్, దేవోల్ల రాములు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పెంటమ్మ, మణెమ్మ రాణి, బుధవ్వ, శాంతవ్వ సంపతవ్వ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-మద్దూరు

ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖ లో ఆయిల్ పామ్ కన్సల్టెంట్, జాతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ రిటైర్ శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు, ఈ సందర్భంగా మండలంలోని వల్లంపట్ల గ్రామంలో పోగుల గౌరయ్య వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి.ఎన్.రావు హాజరై మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ద్వారా రైతులకు అధిక లాభాలు పొందవచ్చున్నారు. అలాగే మొదటి మూడు సంవత్సరాలు దాటిన తర్వాత అంతర్ పంటలు వేసుకొని అదనపు ఆదాయం కూడా పొందవచ్చున్నారు. ఒకసారి మొక్క నాటితే 30 ఏళ్ల వరకు రైతులు సుస్థిర ఆదాయం పొందవచ్చన్నారు. అలాగే రైతులకు ఆయిల్ పామ్ పంట సాగులో తెగుళ్ల నివారణ సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. మండల వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు చేయుటకు ఆసక్తిగల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి పండరి ఆయిల్ ఫామ్ జిల్లా కో ఆర్డినేటర్ శంకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ రామకృష్ణ, ఏ ఈ ఓ రాకేష్, రాధిక, అఖిల్, కల్పన, అనూష, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతుల తదితరులు పాల్గొన్నారు

ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు తొలగించిన పంచాయితీ సిబ్బంది



నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా రాజకీయ నాయకుల పోస్టర్లు ఫ్లెక్సీలు ఉంచరాదని ఆదేశాలు ఉన్నందున మండల కేంద్రంలోని రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు, పార్టీల జెండాలను గ్రామ పంచాయితీ సిబ్బంది తొలగించారు. గోడలపై ఉన్న రాజకీయ రాతలపై పెయింట్ వేశారు. మండల కేంద్రం లో రాజకీయ నాయకుల విగ్రహాలు లేవని, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్ర బోస్ విగ్రహాలు ఉన్నాయని వాటికి కవర్లు కప్పి పెట్టాలని ఆదేశాలు లేవని పంచాయితీ సిబ్బంది తెలిపారు.





పంటలను పరిశీలించిన హార్టికల్చర్ అధికారులు



నవతెలంగాణ-మర్కుక్

సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్, జీడిమెట్ల, హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం మండలపరిధిలోని పాతూరు గ్రామంలో కూరగాయల పంటలపై ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఎంటమాలజీ) డాక్టర్ శ్వేత సూర్యార్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ప్లాంట్ పాథాలజీ) సుధాపిలు వంకాయ పంటలో పండ్లు రెమ్మల తొలుచు పురుగు నిర్వహణ గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. పండ్లు షఉట్ బోరర్ నిర్వహణ కోసం వారు పర్యవేక్షణ కోసం ఎకరానికి 4-5 చొప్పున లింగ ఆకర్షణ బుట్టలను అమర్చాలని, మొక్క యొక్క 10 మీటర్ల ఎత్తులో సామూహిక ట్రాపింగ్ కోసం ఎకరానికి 10 చొప్పున అమర్చాలని సూచించారు. కార్యక్రమంలో సౌమ్య హార్టికల్చర్ అధికారి సౌమ్య, ఎఈవో రజనీకాంత్, రైతులు సత్యన్నారాయణ , లక్ష్మీ గౌరమ్మ, తదితరులున్నారు.

దౌలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండలపరిధిలోని దౌలాపూర్ గ్రామంలో చిలుకూరి బాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడిసిటి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ వంటేరు యాద లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని రోగాలకు సంబంధించిన బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.దివ్య, డాక్టర్. నిషిత, డాక్టర్. ఓం ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ కాదుర్ల రాజు,మార్కెటింగ్ బాయ్స్ బాబూ గౌడ్, శేఖర్, చేరాలు, నందు పంచాయతీ సెక్రటరీ సతీష్, ఆశ వర్క్ పద్మావతి,ఇటిక్యాల సుధాకర్ రెడ్డి,సపయి కార్మికులు మైసయ్య, బాలమ్మ, వెంకటమ్మ, గోళ్లేనా నర్సిములు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

దూల్మిట్ట జేఏసీ బందు విజయవంతం



నవ తెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దూల్మిట్ట మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి పిలుపుమేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో వర్తక వాణిజ్య సముదాయాలు స్వచందంగా బందు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ ప్రచార కమిటీ కార్యదర్శి చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ, గత నాలుగు సంత్సరాలుగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన ఎమ్మెల్యే టికెట్ పోతే జనగామలో అర్థనగ్న ప్రదర్శన చేశాడని చేర్యాల రెవెన్యూ డివిజన్ పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, జెఏసీ నాయకులు గద్దల మహేందర్,సుందరగిరి భాస్కర్, మహిపాల్ గౌడ్, రమేష్, సాంబయ్య, ఆంజనేయులు, రాములు, నరేష్, నితిన్, తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు త్రాగి ప్రభుత్వ టీచర్ మృతి



నవ తెలంగాణ-దుబ్బాక

రెండేళ్ళుగా పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మానసికంగా కృంగి జీవితంపై విరక్తి చెందిన ఓ ప్రభుత్వ టీచర్ గడ్డి మందు త్రాగి మృతి చెందిన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలో బుధవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మాజిగారి రమేష్ గౌడ్(48) ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్నారు.ఈ క్రమంలో రెండేళ్ళ క్రితం పక్షవాతంతో ఇంటికే పరిమితమయ్యాడని, దీంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది పలుమార్లు చనిపోతానని తండ్రితో అనేవాడన్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 6:30 ప్రాంతంలో గడ్డి మందు తాగి వాంతులు చేసుకోగా గమనించిన తండ్రి మల్లయ్య వెంటనే కొడుకును దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడి నుంచి సిద్దిపేటలోని జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. గాంధీకి కాకుండా ఎల్లారెడ్డిపేటలోని అశ్విన్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే రమేష్ మరణించినట్లు డాక్టర్‌లు చెప్పారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

ఆశా జ్యోతి చిన్నారులకు అల్పాహార పంపిణీ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆశ జ్యోతి చిన్నారులకు దాతలు ముందుకు వచ్చి ఏదో రూపంలో సహాయం చేయాలని గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, 16వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ అన్నారు. బుధవారం దుర్గ ప్రసాద్ 55వ జన్మదినం సందర్భంగా చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఆశాజ్యోతిలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదో ఒక శుభకార్యం వల్ల చిన్నారుల కడుపు నింపే పనిని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టుకోవాలన్నారు. లక్షలు ఖర్చు చేసి ఎక్కడో ఒకచోట సంబరాలు చేసుకోవడం సహజమన్నారు. అవే సంబరాలు ఆశాజ్యోతి చిన్నారులతో చేసుకోవడం వలన వారి ఆకలి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్ సూరంలింగం, రాజారాం, దొంతుల ప్రభాకర్,మాదాసు జగదీశ్వర్, గాడి పల్లి బలరాం, గుండు మల్లేశం, ఎల్లంరాజు, చంద్రమౌళి, మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేయం

దళిత బందు ఎంపికపై చీలాపూర్ దళితుల ఆందోళన
గ్రామ పంచాయతీ,ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన



నవతెలంగాణ-బెజ్జంకి

దళిత బందు పథకం లబ్ధిదారుల ఎంపికలో అధికారులు గుట్టుచప్పుడు కాకుండా కొందరిని ఎంపిక చేసి అన్యాయం చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయమని చీలాపూర్ దళిత సామాజిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చీలాపూర్ గ్రామ పంచాయతీ,మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం అవరణం వద్ద దళిత బందు పథకం లబ్ధిదారుల ఎంపికలో అధికారులు, అధికార పార్టీల నాయకులు గుట్టు చప్పుడుకాకుండా వ్యవహరించిన తీరుపై దళిత సామాజిక ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ రాగుల మొండయ్యను దళిత బందు పథకం లబ్ధిదారుల ఎంపికపై వివరణ కోరడానికి ప్రయత్నిస్తే అందుబాటులోకి రాకుండా దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.దళిత బందు పథకంలో అత్యధికంగా అన్యాయానికి గురవుతున్నది ఎక్కువ మంది నీరుపేద దళిత సామాజిక వర్గాల ప్రజలేనని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

దోపిడీ దొంగలేవరో ప్రజలే నిర్ణయిస్తారు


రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్



నవతెలంగాణ-బెజ్జంకి

దోపిడీ దొంగలేవరో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనా లేక కాంగ్రెస్ పార్టీనా ప్రజలే నిర్ణయిస్తారని ప్రజా నిర్ణయాలను ఎల్లప్పుడు శిరసావహిస్తామని రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లెపల్లి ఆశీర్వాద సభలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను దోపిడీ దొంగల్లా ఊర్లల్లకు వస్తున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం చేసిన వాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ప్రజలను మభ్య పెడుతున్నారని, మీరు మండలంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ సవాలును స్వీకరించాలని సూచించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం పరితపించే నేత కేసీఆర్



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే ఘనవిజయం సాధిస్తుందని ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వారు 'నవతెలంగాణ'తో మాట్లాడుతూతో ప్రజల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ, గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో అనేక సంక్షేమ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ప్రజల దీవెనలు సీఎం కేసీఆర్‌కే ఉన్నాయని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మూడు ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ విజయ దుందుబి మోగించడం ఖాయమన్నారు.

ఆయిల్ పామ్ సాగులో అధిక లాభాలు

- సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను ఏపుగా పెంచాలి
- ఎకరాకు 8 నుంచి 10 టన్నుల దిగుబడి వస్తుంది
- రాష్ట్ర సలహాదారులు బీఎన్ రావు



నవతెలంగాణ- జగదేవపూర్

ఆయిల్ పామ్ సాగులో అధిక లాభాలు పొందవచ్చని పంట పర్యవేక్షణపై రాష్ట్ర ముఖ్య సలహాదారు బీఎన్ రావు సూచించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల ఆయిల్ పామ్ రైతులతో దౌలాపూర్ గ్రామంలో గల రైతు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కేంద్రంలో రైతులకు పంట పర్యవేక్షణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బివిఎన్ రావు మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు చేసుకున్న తర్వాత ఆయిల్ పామ్ పంట సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు. మొక్కలకు నీరు ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఎర్రనినెలలో చెట్లు ఏపుగా పెరుగుతాయని సూచించారు. పంట మొదటి సంవత్సరం వరకు ఒక మీటర్ దూరంలో ఎరువులు వేసుకోవాలన్నారు. రెండో సంవత్సరం రెండు మీటర్ల దూరంలో నీరు అందించి తడిగా ఉండేలా చూసుకొని అలాగే మూడో సంవత్సరం నుంచి మూడు మీటర్ల దూరంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎరువులు కూడా మూడు మీటర్ల దూరంలోనే వేయాలని అన్నారు. మూడు మీటర్ల దూరంలో నీరు అందించి ఎరువులు వేయడం వల్ల మొక్క ఏపుగా పెరిగి మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే మొక్కకు నీరు ఎక్కువగా ఉండటం వల్ల మగజాతి గెలలు వస్తాయని ఆడజాతి గెలలు తక్కువగా వస్తాయని అన్నారు.మొక్కకు మొదలు ప్రాంతంలో తక్కువ నీరు ఉండేలా చూసి నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. మగ జాతి గెలలు క్రాపు రావని అని ఆడ జాతి గెలలు మాత్రమే క్రాపు వస్తాయన్నారు. 30 నెలల తరువాత గెలలు అలాగే ఉంచాలన్నారు. అలాగే మొక్కకు మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో అంతర పంటలు వేసుకోవచ్చునని సూచించారు. మొక్కల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను తొలగించి ఎరువులు వేసుకున్నట్లయితే మొక్కలు తొందరగా పెరిగి దిగుబడి ఇస్తాయని సూచించారు. మొక్కలు ఎక్కువగా పెరిగినప్పుడే మంచి దిగుబడి అందుతుందని, రైతులు కూడా ఆర్థికంగా ఎదుగుతారని సూచించారు. జగదేవపూర్ మండలంలో సుమారు 650 పైగా ఎకరాలు ఆయిల్ పామ్ నాటు వేశారని అన్నారు.ప్రతి రైతు తమ పక్క రైతులకు కూడా ఆయిల్ పామ్ పంటలపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయిల్ పామ్ రైతులకు మంచి దిగుబడి వస్తుందని. ఆర్థికపరంగా బలోపేతం అవుతారని సూచించారు. మొక్క ఈ నెలను కత్తిరించకూడదని తెలిపారు. కత్తిరించడం వల్ల మొక్క కాండం బలపడదని తెలిపారు. కాండం బలంగా ఉన్నప్పుడే దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో ఉంటుందన్నారు. పరిశ్రమలు అందుబాటులో ఉన్నాయని ఇతర వ్యక్తులు చెప్పే మాటలు నమ్మకూడదని అన్నారు. పరిశ్రమలు మన దగ్గరే ఉన్నాయని మార్కెటింగ్ తప్పకుండా ఉంటుందని ఎంత దిగుబడి వచ్చినా కొనడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రైతులు అడిగిన అన్ని ప్రశ్నలకు బీవీ ఎన్ రావు ఓపికగా సమాధానాలు చెప్పి రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీత, మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆయిల్ పామ్ మండల ఇంచార్జ్ శంకర్, ఏఈవోలు భాను ప్రసాద్, ఖలీల్, సమత, కిరణ్, శరణ్య, రైతులు దుర్గారెడ్డి, బంగారు రెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డి, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, బాలరాజు సంపత్, సురేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లేశం, నర్సింలు, కరుణాకర్, వెంకట్ రెడ్డి, ముత్యాలు, నరసమ్మ, సాయిలు, నర్సింహులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ కరెంటు ... అధికారి పాలు

సొంత వాహనాలకు విద్యుత్ వాడుకుంటున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి
అడిగితే సంక్షేమ పథకాలు నిలిపేస్తామని బెదిరింపు
కలెక్టరేట్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ -సిద్ధిపేట రూరల్

సర్కార్ కరెంటు అధికారుల పాలైన సంఘటన నారాయణరావుపేట మండల పరిధిలోని మాటిండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి జీపి విద్యుత్‌ను వాడుకుంటూ ప్రభుత్వ నిధులకు గండి కొడుతున్నారు. కార్యదర్శితో పాటు ఆదర్శంగా ఉండాల్సిన సర్పంచ్ నారాయణ కూడ విద్యుత్‌ను సొంత ఎలక్ట్రిక్ స్కూటీలకు వినియోగించుకుంటున్నారని, పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు విద్యుత్‌ను ఎందుకు వాడుకుంటున్నారని అడగ్గా తమ ఇష్టం, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారన్నారు. విద్యుత్ అక్రమ దుర్విని యోగానికి పాల్పడ్డ వారి నుండి రికవరీ చేసి, గ్రామ పంచాయతీ ప్రభుత్వ విద్యుత్ ను వినియోగిస్తున్న సర్పంచ్ కొంగరి నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్, ఎంపీడీవోకు మంగళవారం ఫిర్యాదు చేశారు.

నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం

కంటికి రూపం ఇంటికి దీపం
మమతకు అపురూపం
అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య



నవ తెలంగాణ-గజ్వేల్

కంటికి రూపం ఇంటికి దీపం, మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సెయింట్ జోషఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్‌లో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ సౌమ్య పాల్గొని మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కుల గురించి తెలిపారు. బాలల అక్రమ రవాణా చట్టం, బాల్య వివాహాలు బృహన హత్యలు మొదలగు చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు ఎస్సై యాదగిరి, సెయింట్ జోసఫ్ గర్ల్ హై స్కూల్ సిస్టర్ బ్రిడ్జిట్ ఉపాధ్యాయులు ఆరోగ్య సుశీల శ్రీదేవి ఆరోగ్యమేరీ నర్సింలు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మ చారి, యామిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి సీఎం కేసీఆరే

- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి కేసీఆరే ముఖ్య మంత్రి అవుతాడని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారి భారీ కాన్వాయ్‌తో బుధవారం కొమురవెల్లికి రాజేశ్వర్ రెడ్డి వచ్చారు. అనంతరం మల్లన్నను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ముఖ మండపంలో పట్నాలు వేసి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కొమురవెల్లి మల్లన్న ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. రెండు పర్యాయాలు కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. జనగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలు అవకాశం ఇవ్వాలన్నారు. ఈనెల 16న జనగామలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఆ సభలోనే రాష్ట్ర ఎన్నికల మ్యానిఫెస్టో కేసీఆర్ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, దుల్మిట్ట మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

ముదిరాజ్‌లు చైతన్యవంతం కావాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండి మరింత చైతన్యాన్ని సాధించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆర్మీ ఉద్యోగాలు సాధించిన గజ్వేల్ నియోజకవర్గం గిరిపల్లి గ్రామానికి చెందిన పిట్ల బానుప్రసాద్, వీరరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పాపని కీర్తి కుమార్‌లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గిరిపల్లి, వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన యువకులు ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. వారికి ముదిరాజ్ సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. బీసీ డి గా ఉన్న ముదిరాజులు ఉద్యోగాలు సాధించడం గగనంగా మారిందన్నారు. బీఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కదుల్ల ఎల్లేశం, వార్డు ప్రెసిడెంట్ శ్రీరామ్ మల్లేశం, వార్డు యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్, ఉడుగుల గణేష్, రొట్టెల రవి, మాధరమైన కార్తీక్, మర్కంటి హరీష్, పూదరి శ్రీకాంత్, దువ్వల నరేష్, మొగుళ్ళరాజు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి



నవ తెలంగాణ-గజ్వేల్

దేవుడు కరుణించినా పూజారి వరమివ్వడం లేదన్న నానుడి గజ్వేల్ నియోజకవర్గంలో అమలవుతుందని దళిత్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు అన్నారు. సిద్దిపేట జిల్లా మంత్రి తన్నీరు హరీష్ రావు దళిత జర్నలిస్టులకి దళిత బంధు మంజూరు చేయాలని సూచించినప్పటికీ గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రం అమలు చేయడం లేదన్నారు. ముగ్గురు జర్నలిస్టులకు మాత్రమే దళిత బంధు అమలుచేసి చేతులు దులిపేసుకున్నారని విమర్శించారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గం అమలు చేసిన పథకం గజ్వేల్ నియోజకవర్గంలో అమలు చేయకపోవడానికి కారణాలు ఏంటని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులకు దళిత బందు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి స్పందించి గజ్వేల్ నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులు అందరికీ దళిత బంధు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో బి డబ్ల్యు జే ఎస్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూజేఎస్ గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ దాస్, ప్రచార కార్యదర్శి రామ స్వామి, దోమ నర్సింలు, చింతకింది స్వామి, శ్రీనివాస్ ప్రభాకర్, గిరి, కరుణాకర్ కనకయ్య, మల్లేశం, కరుణాకర్, ప్రవీణ్, ఎల్లం రాజు, మహేష్, దుర్గయ్య, దయాకర్ తదితరులు ఉన్నారు.

సీఎం, మంత్రి ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



నవ తెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల కోడ్ వచ్చినా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుల ఫ్లెక్సీలను సిద్దిపేట జిల్లా అధికారులు తొలగించడం లేదని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చి 48 గంటలు గడుస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్లెక్సీలు ఇంకా పట్టణంలో అక్కడక్కడ కనిపిస్తున్నాయని, ప్రధాన రహదారుల్లో మాత్రమే ఫ్లెక్సీలను తొలగించారన్నారు. పలు వీధులలో, ఆటోలకు ఇంకా ఫ్లెక్సీలు కనపడుతున్నాయని వాటిని వెంటనే తీసివేయాలన్నారు. సిద్దిపేట జిల్లా ఉద్యోగులకు ఎన్నికల కోడ్ వర్తించదా అని మండిపడ్డారు. ఏకపక్షంగా వ్యవహరిస్తే అట్టి ఉద్యోగులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. సిద్దిపేట పట్టణంలో క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీలు పలు పథకాల ఫోటోలు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయాన్ని వెంటనే ఖాళీ చేయాలన్నారు. క్యాంపు కార్యాలయాన్ని అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని, దీనిపై కూడా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరీ మదు, సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి


- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ రఘురాం



నవతెలంగాణ-సిద్దిపేట

బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డా. టి.రఘురాం అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవదికార సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో కళాశాల బాలికలు, పోలీసు శాఖ, కోర్టు స్టాఫ్ కలిసి కోర్టు కాంప్లెక్స్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు బాల్య వివాహాలు చేసుకోవద్దని తెలిపారు. బాలికలకు సామాజికంగా ధైర్యం ఇవ్వాలన్నారు. వాళ్ళు కచ్చితంగా దేశ అభివృద్ధికి ఉపయోగపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్. స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి, ఆశ వర్కర్లు, షి టీం స్టాఫ్, భరోసా టీం, బాలికల సంక్షేమ సమితి సిద్దిపేట్ చైర్ పర్సన్ సభ్యులు బాలచంద్రం, నరసింహులు, మంజుల, న్యాయ సేవ సిబ్బంది మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

మండలంలోని చందాపూం గ్రామ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం ఉప అధ్యక్షుడు బొడ్డు నర్సింలు యాదవ్ బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ యువత



నవ తెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై విసుగు చెంది బీఆర్ఎస్ నుంచి యువత బీజేపి పార్టిలో చేరడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల మూడు నియోజకవర్గాలు తప్ప తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపద పెంచుకుంటున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా గొర్రెలు, మేకలు, గేదెలు ఇస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వాపోయారు. బిజెపి పార్టీలో చేరిన చందు, మహేష్ గౌడ్, యాదగిరి, వేణు, కృష్ణ, సంతు, పరశురాములు, రవి కుమార్, జీవన్, రవి, గణేష్, శ్రీకాంత్, దాసు, కనకరాజులను ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. సుమారు 20 మంది కార్యకర్తలు బిజెపిలో చేరారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు పటిష్టంగా అమలు చేస్తున్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై గతంలో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల చిత్రాలను రంగులతో గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. రాజకీయ నాయకులతో పాటు ప్రజలు కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని సంబధిత మండల అధికారులు సూచించారు.

రెవెన్యూ డివిజన్ జీవో తెస్తానని ఉట్టి చేతులతో వచ్చావా పల్లా

- పల్లాకు ఓట్లు అడిగే హక్కు లేదు
- సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

చేర్యాలను రెవెన్యూ డివిజన్ జీవో తీసుకొస్తానని హామీ ఇచ్చి ఉట్టి చేతులతో వచ్చావా అని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ జీవో తీసుకునే జనగామ నియోజకవర్గానికి వస్తానన్న మాటలను అప్పుడే మర్చిపోయావా అని గుర్తు చేశారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకుండా ఈ ప్రాంత ప్రజల ఓట్లు అడిగే నైతిక హక్కు పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదన్నారు. స్థానికేతర నాయకుల పాలనలో చేర్యాలకు న్యాయం జరగదన్నారు. చేర్యాలలో అడ్డుకున్నట్టే పల్లా రాజేశ్వర్ రెడ్డిని గ్రామాల్లో ప్రజలు అడ్డుకుంటారని హెచ్చరించారు.

కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన సీపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ఈ నెల 15న జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్ని సిద్దిపేట సిపి శ్వేతా రెడ్డి పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణంలోని సబ్ స్టేషన్ పక్కన సభ ఏర్పాటు పనులు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను హుస్నాబాద్ ఏసీపి సతీష్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్, అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ ప్రకటన చేయకపోతే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం

- ఆర్య వైశ్య సంఘం కొమురవెల్లి మండల అధ్యక్షుడు మాంకాల నగేష్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటన చేయకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆర్య వైశ్య సంఘం కొమురవెల్లి మండల అధ్యక్షుడు మాంకాల నగేష్ హెచ్చరించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం 31 వ రోజుకు చేరాయి. దీక్షల్లో కొమురవెల్లి మండల ఆర్యవైశ్యులు కూర్చున్నారు. వారికి జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డిలు కండువా వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ న్యాయమైన కోరిక అని, ఒకప్పుడు తాలూకాగా, ఈ ప్రాంత ప్రజలు ఏసీపీ,విద్యుత్తు హుస్నాబాద్, చేర్యాల కొమురవెల్లి మండలాలకు ఆర్డీఓ సిద్దిపేట, అగ్రికల్చర్ డివిజనల్ అధికారి కార్యాలయానికి వెళ్లాలంటే గజ్వేల్, అసెంబ్లీ జనగామ, ఎంపీ బోనగిరి ఇలా విడదీసి చేర్యాల ప్రాంతాన్ని ముక్కలు చెక్కలుగా చేసి ఎంతో ద్రోహం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల పోరాటాన్ని సీఎం కేసీఆర్ తక్షణమే గుర్తించి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాంకాల శంకర్ లింగం, అంబడిపల్లి బుచ్చిలింగం, కాపర్తి కృష్ణమూర్తి, రావికంటి సత్యనారాయణ, జైన నరేష్, మాంకాల వీరేశం, కాపర్తి మల్లికార్జున్,మాంకాల సరిత, ఉప్పల నాగరాణి, అంబడిపల్లి లావణ్య వెల్దె కల్యాణి, దీక్షలో కూర్చోగా వారికి మద్దూరు మండల జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్, బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, మాజీ ఎంపీపీ తోకల ఉమారాణి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లి గారి యాదగిరి, కౌన్సిలర్ చెవిటి లింగం, బిజ్జ రాము, సనవాల ప్రసాద్, రామడుగు బాలరాజు, ఆలేటి యాదగిరి, పోతుగంటి ప్రసాద్, బియ్య రమేష్, తదితరులు సంఘీభావం తెలిపారు.



అన్నదానం మహా దానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులు ఎన్ బి. ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్.రాజమౌళి మాట్లాడుతూ అన్నదానం మహాదానం, ఈ మాసం పితృపక్ష మాసమని ఈ రోజుల్లో అన్నదానం నిర్వహిస్తే మంచిదదన్నారు. స్వర్గీయ ఎన్ బి నాగలక్ష్మి రామనాథం దంపతుల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తున్నామని కుమారులు ఎన్ బి ప్రభాకర్ వారి సోదరుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులు ఎన్ బి ప్రభాకర్,సిద్ధి బిక్షపతి, ఆత్మెల్లి లక్ష్మయ్య, కొమరవెల్లి శంకరయ్య,అయిత సత్యనారాయణ, సిద్దేశ్వర్ ఉమేష్,సంతోష్,ఎన్ బి ప్రభాకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

బంద్ విజయవంతం





నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతం అయ్యిందని జేఏసి నాయకులు తెలిపారు. స్వచ్ఛందంగా వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, వైన్స్ లు,దుకాణాలు బంద్ పాటించాయని, రెవెన్యూ డివిజన్ సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ తమ షాపులను మూసివేసి నిరసన తెలిపారని అన్నారు.

నవతెలంగాణ- కొమురవెల్లి

రెవెన్యూ డివిజన్ కు మద్దతుగా కొమరవెల్లిలో బంద్ విజయవంతం అయింది. జేఏసీ నాయకులు బందుకు పిలుపు ఇవ్వడంతోవ్యాపార వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దుకాణ సముదాయాలను మూసి వేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుడిగే గురువయ్య గౌడ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాములు చారి, సిపిఐ , నాయకులు తదితరులు పాల్గొన్నారు

మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా

- నంబర్ ప్లేట్, లైసెన్స్ లేకున్నా పట్టించుకోని అధికారులు, పోలీసులు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామ మోయతుమ్మెద వాగు శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బుధవారం బస్వాపూర్ మోయతుమ్మెదవాగు శివారులో పట్ట పగలు పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు యథేశ్చగా ఇసుక రవాణా చేస్తున్నారు. అలాగే రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రాంతాల్లో ఇసుక నిల్వలు చేస్తున్నారని వినికిడి. అధికారులు తూతూ మంత్రంగానే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చినా అధికారులు స్పందించడంలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాహన నిబంధనల ప్రకారం ప్రతి వాహనానికి నంబరు ప్లేట్, డ్రైవర్లకు లైసెన్స్ ఖచ్చితంగా ఉండాల్సి ఉండగా, ఎలాంటి నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా ట్రాక్టర్లలో ఇసుక అక్రమ వాహనాలను రాంగ్ రూట్లో రోడ్డెక్కిస్తూ ప్రమాదాలకు బాటలు వేస్తున్నారని చెప్పవచ్చు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన బొంగోని సురేష్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌ను ఉస్మానియా ఉద్యమకారుడు, బీసీ నాయకుడు .డాక్టర్, బొంగోని సురేష్ గౌడ్ జనగామ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని. వంద మంది బీజేపీ కార్యకర్తలతో కలిశారు.ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు చేసి, ఏబీవీపీ.విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ కల్గిన కార్యకర్తగా అనేక ఉద్యమాలు చేసి జైలు జీవితం అనుభవించానన్నారు. తన కుటుంబాన్ని సైతం వదిలి తెలంగాణ కోసం పోరాటం చేశానన్నారు. యువకులు, నిరుద్యోగుల కోసం ధర్నాలు, ర్యాలీలు రాస్తారోకోలు చేసి ఎన్నో కేసులు పాలైన తనకు జనగామ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఈటెల రాజేందర్‌ను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బీజేపీ జనగామ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయిస్తే మొక్కవోని దీక్షతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. కబ్జాల చేర్యాలకు విముక్తి కల్పించి. అభివృద్ధి పథంలో నడిపించేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నర్రా మహేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, సురేందర్ బీజేవైఎం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్కె శర్మ



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజవర్గ కేంద్రంలో ఈ నెల 15న సీఎం కేసీఆర్ నిర్వహించనున్న ఎన్నికల సమరశంఖారావం సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎన్నికల మండల ఇంచార్జీ ఆర్కె శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతుబీమా, వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంపు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి పేద ప్రజల పక్షాన ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, నాగరాజు వంశీధర్‌రావు, మండల కన్వీనర్ సంజీవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మండల ఎన్నికల ఇంచార్జీ వంశీధర్‌రావు, కర్ర రవీందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో సిద్దిపేట అర్బన్ మండలం బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ బబ్బురి నరేష్ గౌడ్, జనగామ సందీప్ , నాంచారు పల్లి- గ్రామ యూత్ అధ్యక్షుడు, సంకటి నాగరాజు , సికే ప్రమోద్, సంకటి అజయ్, కార్యదర్శి అనిల్, శేఖర్, శ్రీనివాస్‌లు బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో చేరారు. చిన్నకోడూర్ మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితో పాటు 10 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వొద్దు

- చేర్యాల రెవెన్యూ డివిజన్ బంద్ విజయవంతం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేంతవరకు బీఆర్ ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వొద్దని, జేఏసీ డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి, జేఏసీ కన్వీనర్ రామడుగు బాలరాజులు కోరారు. జేఏసీ బందుకు పిలుపునివ్వడంతో. మద్దూరు జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని దుకాణ సముదాయాలను, మూసి వేయించి జేఏసీ నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వొద్దని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో రెవెన్యూ డివిజన్లో ప్రకటించారని, పాత నియోజకవర్గమైన చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఎందుకు ప్రకటించడం లేదన్నారు. ఇందులో పెద్ద కుట్రనే ఉందన్నారు. రెవెన్యూ డివిజన్ ప్రకటించాకే చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాలలో ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొమ్మ గాని శివయ్య గౌడ్, మేక మల్లేశం , జేఏసీ నాయకులు కనక చంద్రం, పుల్లూరి రాజు, రమేష , సుదర్శన్ రెడ్డి, భద్రయ్య శ్రీనివాస్, పసి అహమ్మద్, నీరటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు

మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కేసీఆర్ సీఎం అవ్వడం ఖాయమని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భంగా కొమురవెల్లి నుంచి జనగామ వరకు బాణాసంచాలు కాల్చి బైక్ ర్యాలీగా కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు, తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ లేవని వారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జీడి కంటి సుదర్శన్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, సుందరగిరి స్రవంతి పర్శరాములు గౌడ్, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, నాయకులు చెట్కూరి తిరుపతి, బోయిని మనోహర్, మేక గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ నాయకులు, పాల్గొన్నారు.

ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరానికి వేదికైన బాలుర హబ్



నవతెలంగాణ-గజ్వేల్

యన్ సీ సీ లో ప్రతిష్టాత్మకమైన ప్రత్యేక జాతీయ శిబిరానికి గజ్వేల్ బాలుర హబ్ వేదిక అయిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా నిర్వహించనున్న యన్ సీ సీ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని క్యాంప్ కమాండెంట్ నిజామాబాద్ బెటాలియన్ కల్నల్ సునీల్ అబ్రహం క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కల్నల్ పి యస్ నందాలు తెలిపారు. దేశంలోని మొత్తం 17 యన్ సీ సీ డైరెక్టరేట్ ల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచే దాదాపు 300 క్యాడెట్‌ల కోసం నిర్వహించే ఈ క్యాంప్ 12 తేది నుంచి 23 వరకు జరగనున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఈ నెల 14 తేది నుంచి 23 తేది వరకు సంగారెడ్డి బెటాలియన్ నుంచి మరో 600 మంది క్యాడెట్లతో సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని కూడా నిర్వహించబోతునట్లు నిర్వహణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు తెలియజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం

నవతెలంగాణ-మర్కుక్: మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన గౌరోల్ల రాజవ్వ (78) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. బుధవారం గ్రామ సర్పంచ్ అచ్చం భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చల్ల నాగరాజు, గౌరోల్ల స్వామి, రాములు, బాబు, నర్సింగ్ తదితరుల పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



నవతెలంగాణ-మద్దూరు

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని ఏఆర్ఓలు అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మద్దూరు ఎస్సై షేక్ యునుస్ అహ్మద్ అలీలు కోరారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ.పోలీస్ సిబ్బంది.పంచాయతీ కార్యదర్శులకు, ఎన్నికల కోడ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎన్నికల నిర్వాహణకు ఆరు టీంలు పనిచేస్తాయని వారు తెలిపారు. గ్రామాలలో ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఉండకూడదని అదేవిధంగా రాజకీయ పార్టీల గద్దెలకు, వాల్ రైటింగ్స్‌కు, సున్నాలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, దూల్మిట్ట ఎం సి సి లు శ్రీనివాస్, రాంప్రసాద్, ఎంపీఓ కాజా మొయినుద్దీన్, ఏ ఎస్సై విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

అనర్హులకు బీసీ బంధు ఇవ్వడం సబబేనా

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలో అనర్హులకు బీసీ బంధు ఇవ్వడం సబబేనా అంటూ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మంచి ఉద్దేశ్యంతో ప్రారంభించిన బీసీ బంధు పథకాలు అభాసుపాలు అవుతోందన్నారు. అర్హత ఉన్న వారిని కాకుండా అనర్హత ఉన్న వాళ్ళకు ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగాలు చేస్తున్న వాళ్లకు గ్రామంలో నివసించని వాళ్ళకు ఇచ్చారన్నారు. కనీసం కుల వృత్తికి కూడా సంబంధం లేని వాళ్లకు ఇచ్చి అంత మంచి పథకాన్ని తూట్లు పొడిచారన్నారు. అర్హత ఉన్న వారిని కాకుండా అనర్హులకు ఇవ్వడంలోనే అవినీతి జరుగుతుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1 st Addl JFCM JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.No. 409 of 2022

Between:-
Kalali @ Machepally Raju ...Plaintiff
AND
Kalali Ramulamma & Others ...Defendants

NOTICE

To
Mukkanti Swarnalatha W/o P.L.Thilak, Aged about Major, Occ: Business, R/o C/o Kalali Rukkamma, Venkatapur Village Sadasivapet Mandal, Sangareddy District. ...Defendants No 5

Whereas, the plaintiff filed the suit vide in O.S.No.409 of 2022 against you and other defendants on the file of Hon'ble Ist Addl Jfcm Junior Civil Judge at Sangareddy for Partition and Separate Possession in respect of the suit schedule property and the said suit is now stands posted on 17-10-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Ist Addl Jfcm Junior Civil Judge at Sangareddy on -17-10-2023 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

// By Order of the court//
R.SRINIVAS
Advocate
Sangareddy
Cell: 9490098721

THE HON'BLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT :SANGAREDDY,
O.S. No. 645 of 2023

Between:
Madasu Ravi Chand and and 2 others ... Plaintiffs.
And
The TahsildarAmeenpur Mandal And ALL CONCERNED ... Defendants / Respondents

NOTICE

Please take notice that my clients have filed Suit for Declaration to Declare the Plaintiffs are the Legal heirs of the Late SMT DOPPALAPUDI VAJRAMMA W/O MADASU RAVI CHAND. Suit filed under order -VII, Rule-1&2 of CPC. R/W. U/s. 26. of against Defendants/ Respondents and the above case is posted on17-10-2023 for your apperance before The Hon'ble Principle Junior Civil Judge At :Sangareddyin the above case either in person through an advocate on the above date at 10.30 a.m. if you fail to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
CH. SRINIVAS
Advocates
Cell:9912340012
Cell:6303366114.
Sangareddy

డాక్యుమెంట్ పోయినది:

I, వంగపోలి రమణమ్మ భర్త శివ వయస్సు 35 సంగారాలు ఇ.నెం. 7-7, [illegible] గజ్వేల్ లో [illegible] 3566/2010 మరియు 66/2006 గల డాక్యుమెంట్స్ [illegible] రమణమ్మ సెల్: 8096873425

CH.PANDARI
B.A..L.L.B
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
SOP 9 OF 2023

Between:
Mr. Sandhugudam Raghu and Ors ...Petitioners
AND
To whomsoever it may concern
The Branch Manager State Bank of India ...Respondents 1 and 2

Take Notice the petitioners herein above have filed the above SOP No. 9 OF 2023, on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy, for grant of Succession Certificate in their favor empowering them to receive the sum of Rs. 3,99,984.34/- deposited with the Respondent No.1, by the deceased Sri. Sandhugudam Anthaiah, i.e. (The Father of the Petitioner No.1). The above case is posted on 19-10-2023 for filing any objections in respect of the above said claim.

Therefore, if any person/persons/individual/entity or parties have any sort of objections or any claim whatsoever in any matter, may appear either in person or through their counsel and may place their objections in writing on 19-10-2023 at 10:30 a.m., before the Hon'ble Senior Civil Judge at Sangareddy or else the case shall be decided on merits.

// **By Order of the Court** //
Sd/-
K.Raj Kumar,
Advocate
H.No.25-35/3/B, 2nd Floor
Ramchandrareedy nagar colony,
Ramchandrapuram Mandal,
Sangareddy District.
Cell: 9912159091

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A. NO. 471 OF 2021
IN
O.S.NO. 1063OF 2021

BETWEEN:
Sudarsana Rao Akunuri and another ...Petitioners / Plaintiffs
AND
P. Sharada and others ...Respondents/Defendants

To,
R4. Srinivasa Rao S/o. S. Ramgopal Rao, Aged 49 years, Occ: Business,
R5. S. Manjula Devi W/o. M. Raghunandhan Rao,Aged 51 years, Occ: House wife, Both 4 and 5 R/o. H.No. 11-3/1, Shanthinagar, Patancheru Town and Mandal, Sangareddy Dist.

NOTICE

Take notice that our client Sudarsana Rao Akunuri and another filed the above suit and filed I.A.No. 471 of 2021 in O.S.No. 1063 of 2021 before the Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. The above I.A. is posted on 01-11-2023 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
J. RAM REDDY,
M. VINOD KUMAR.
Advocates
Patancheru, Sangareddy

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు
I.A. నం 471 ఆఫ్ 2021
IN
O.S. నం.1063 ఆఫ్ 2021

దిగువ వారి మధ్య:
సుదర్శన్ రావు అకునురి మరియు ఇతరులు. ....పిటిషనర్లు / వాదులు ...
మరియు
P . శారద మరియు ఇతరులు. ....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

దిగువ వారికి:
R4. శ్రీనివాస రావు తండ్రి S. రాంగోపాల్ రావు, వయస్సు 49, వృత్తి: వ్యాపారం.
R5. S. మంజుల దేవి భర్త M. రఘునందన్ రావు, వయస్సు 51, వృత్తి: గృహిణి.
4 మరియు 5 యొక్క R/o. H.No.11-3/1 శాంతి నగర్ , పటాన్చెరుటౌన్ & మండలం, సంగారెడ్డి జిల్లా

నోటీసు

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు I.A. నం 471 ఆఫ్ 2021 లో O.S.No. 1063 ఆఫ్ 2021, నా క్లయింట్ సుదర్శన్ రావు ఆకునురి మరియు ఇతరులు దావా దాఖలు చేసారని గమనించగలరు. సదరు కేసు మీరు హాజరగుటకు 01-11-2023కి వాయిదా వేయబడినది. ఆ రోజున గౌరవనీయ మెజిస్ట్రేట్ ఎట్ సంగారెడ్డి సమక్షంలో ఉ.10.30 గం.లకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా మీరు హాజరుకావలెను. లేనిచో కేసు మీ పరోక్షంలో నిర్ణ యించబడుతుంది. న్యాయస్థానం ఉత్తర్వు మేరకు

జె. రామ్ రెడ్డి
M. వినోద్ కుమార్
న్యాయవాదులు
పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 1063 OF 2021

BETWEEN:
Sudarsana Rao Akunuri and another ...Petitioners / Plaintiffs
AND
P. Sharada and others ...Respondents/Defendants

To,
D4. Srinivasa Rao S/o. S. Ram gopal Rao, Aged 49 years, Occ: Business,
D5. S. Manjula Devi W/o. M. RaghunandhanRao, Aged 51 years, Occ: House wife,
Both 4 and 5 R/o. H.No. 11-3/1, Shanthinagar, Patancheru Town & Mandal, Sangareddy Dist.

NOTICE

Take notice that our client Sudarsana Rao Akunuri and another filed the above suit O.S.No. 1063 of 2021 before the Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. The above suit. is posted on 01-11-2023 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
J. RAM REDDY,
M. VINOD KUMAR.
Advocates
Patancheru, Sangareddy

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు
O.S. నం.1063 ఆఫ్ 2021

దిగువ వారి మధ్య:
సుదర్శన్ రావు అకునురి మరియు ఇతరులు. ....పిటిషనర్లు / వాదులు
మరియు
P. శారద మరియు ఇతరులు. ....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

దిగువ వారికి:
D4. శ్రీనివాస రావు తండ్రి S. రాంగోపాల్ రావు, వయస్సు 49, వృత్తి: వ్యాపారం.
D5. S. మంజుల దేవి భర్త M. రఘునందన్ రావు, వయస్సు 51, వృత్తి: గృహిణి.
D4 మరియు D5 యొక్క R/o. H.No.11-3/1 శాంతి నగర్ , పటాన్‌చెరు టౌన్ & మండలం, సంగారెడ్డి జిల్లా

నోటీసు

గౌరవనీయ III వ అదనపు జూనియర సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు O.S.No. 1063 ఆఫ్ 2021, నా క్లయింట్ సుదర్శన్ రావు ఆకునురి మరియు ఇతరులు దావా దాఖలు చేసారని గమనించగలరు. సదరు కేసు మీరు హాజరగుటకు 01-11-2023కి వాయిదా వేయబడినది. ఆ రోజున గౌరవనీయ మెజిస్ట్రేట్ ఎట్ సంగారెడ్డి సమక్షంలో ఉ.10.30 గం. లకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా మీరు హాజరుకావలెను. లేనిచో కేసు మీ పరోక్షంలో నిర్ణయించబడుతుంది. న్యాయస్థానం ఉత్తర్వు మేరకు

జె. రామ్ రెడ్డి
M. వినోద్ కుమార్
న్యాయవాదులు
పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా.